**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ నిర్ణయము కొరకు ది.13-05-2026న బుధవారం సాయంత్రం గం.04-00 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశము**

1/6- ది వైస్-చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, గిరిజన సంక్షేమ శాఖ వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంస్థ అయిన గిరిజన సహకార సంస్థ లిమిటెడ్ (GCC), విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజన రైతులు మరియు స్వయం సహాయక బృందాల నుండి సేకరించిన చిన్న అటవీ ఉత్పత్తులు (MFP) మరియు వివిధ గిరిజన ఉత్పత్తుల సేకరణ, విలువ జోడింపు మరియు విక్రయ కార్యకలాపాలలో నిమగ్నమై ఉందని పేర్కొన్నారు. మరియు ప్రస్తుతం, శ్రీమతి వడ్లమాని అంబాబాయి వారు విజయవాడ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (Government General Hospital) ప్రాంగణంలో 'అరకు వ్యాలీ కాఫీ షాపు'ను (GCC ఫ్రాంచైజీ) ఏర్పాటు చేసి నెలకు రూ.15,000/-ల అద్దె చెల్లించుచున్నారని, మరొక ప్రదేశములో అరకు వ్యాలీ కాఫీ విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి వీలుగా, విజయవాడ నగర పాలక సంస్థ (VMC) ప్రాంగణంలోనే ఒక తగిన స్థలాన్ని కేటాయించవలసినదిగా కోరినారు.

అందుపై, ది వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ వారు, ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనలకు లోబడి, శ్రీమతి వడ్లమాని అంబాబాయి వారికి GCC ఫ్రాంచైజీ కింద అరకు వ్యాలీ కాఫీ షాపును ఏర్పాటు చేయడానికి VMC ప్రాంగణంలో ఒక తగిన స్థలాన్ని/దుకాణాన్ని/ కియోస్క్‌ను కేటాయించే విషయాన్ని పరిశీలించాల్సిందిగా కోరినారు.

రెవెన్యూ ఇన్‌స్పెక్టర్-I (ఎస్టేట్స్) వారు లాల్ బహదూర్ శాస్త్రి యం.సి. హోల్ సేల్ క్లాత్ మార్కెట్ (వస్త్రలత) ప్రాంగణంలోని విఘ్నేశ్వర స్వామి ఆలయం ఎదురుగా 10' X 10' విస్తీర్ణంలో అరకు వ్యాలీ కాఫీ ఒక కియోస్క్‌గా ఏర్పాటు చేయుటకు అవకాశము కలదని తెలిపినారు.

సెక్షన్ 148 (2) ప్రకారం, స్టాండింగ్ కమిటీ ఆమోదంతో బహిరంగ వేలం కాకుండా ఇతర పద్ధతుల్లో ఆస్తిని లీజుకు ఇచ్చే అధికారం కమిషనర్‌కు సంక్రమించి ఉందని తెలియజేయడమైనది. ఈ అధికారం మేరకు, కార్పొరేషన్‌కు చెందిన ఏదైనా చర ఆస్తిని (దాని విలువ ఇరవై ఐదు వేల రూపాయల కంటే ఎక్కువగా ఉండి, ప్రభుత్వం ఎప్పటికప్పుడు జారీ చేసే నోటిఫికేషన్ ద్వారా నిర్దేశించిన గరిష్ఠ పరిమితిని మించకుండా ఉన్నట్లయితే) విక్రయం లేదా మార్పిడి ద్వారా ప్రతి సందర్భంలోనూ కమిషనర్ పరిష్కరించవచ్చు లేదా కార్పొరేషన్‌కు చెందిన ఏదైనా స్థిరాస్తిని గరిష్ఠంగా మూడేళ్ల కాలపరిమితికి లీజుకు ఇవ్వవచ్చు లేదా పైన పేర్కొన్నటువంటి ఏదైనా హక్కును లీజు లేదా రాయితీ రూపంలో మంజూరు చేయవచ్చు.

కావున, ది వైస్-చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, గిరిజన సంక్షేమ శాఖ వారు కోరిన విధముగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజన రైతులు మరియు స్వయం సహాయక బృందాల నుండి సేకరించిన చిన్న అటవీ ఉత్పత్తులు (MFP) మరియు వివిధ గిరిజన ఉత్పత్తుల విక్రయాలను ప్రోత్సహించే నిమిత్తం, ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేయబడిన 'అరకు వ్యాలీ కాఫీ కియోస్క్' వారు చెల్లిస్తున్న విధంగానే, నెలకు రూ. 15,000/- అద్దె + మరియు GST 18% చెల్లించు పద్ధతిపై లాల్ బహదూర్ శాస్త్రి యం.సి. హోల్ సేల్ క్లాత్ మార్కెట్ (వస్త్రలత) ప్రాంగణంలోని విఘ్నేశ్వర స్వామి ఆలయం ఎదురుగా 10' X 10' విస్తీర్ణంలో సొంత ఖర్చులతో **అరకు వ్యాలీ కాఫీ కియోస్క్** ఏర్పాటు చేసుకొనుటకు శ్రీమతి వడ్లమాని అంబాబాయి గారికి మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు కేటాయించు విషయమై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.N5-108438/2026 – E.No.126312)

13/5/26
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

13/05/26
13.5.26

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టర్ NTR ,జిల్లా వారికి.

నకలుఅందరు అధికారులకు :,
: „ కమీషనరు గారి టేబుల్ నకు.
: „ నోటీసు బోర్డునకు.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీమతి కె. వసంతలక్ష్మి, బి.కామ్.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా వారికి.

**ఆర్ సి. ఎమ్3-108634/2021, తేది: 13-05-2026**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.13-05-2026 సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానము పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ. 13/5/26

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంట్ లకు.

,, : కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.13-05-2026న జరిగిన స్థాయీ సంఘ సమావేశపు తీర్మానము**

| | |
|---|---|
| 1 / 6 | ఆమోదించడమైనది. |

సం./- డా. జి. లక్ష్మీశ,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా.

//నకలు//

13/5/26
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.